# అధికార పార్టీని అధికారులు బదనాం చేస్తున్నారు..

- వార్డు సమస్యలు విన్నవించినా పట్టించుకోవట్లేదు
- విద్యుత్ స్తంభాలు విరిగిపడుతున్నాయి చెప్పినా వినట్లే..
- ఎమ్మెల్యే చెప్పిన వినకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటి..?
- రోడ్డు విస్తరణలో అధికారులు ఇస్తారాజ్యం సరికాదు..
- వార్డు ప్రజలను ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకోం..
- మంచినీళ్లు రాక రెండు నెలలు గడుస్తున్నా స్పందన లేదు
- బీఆర్ఎస్ పార్టీ 36వ వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి ఆగ్రహం
- సమస్యలు పరిష్కరించాలని వార్డు ప్రజలతో కలిసి నిరసన దీక్ష
- మున్సిపల్ అధికారుల హామీతో దీక్ష విరమణ




**శామ్, సెప్టెంబర్15(కెరటం ప్రతినిధి)**

అధికార బీఆర్ఎస్ పార్టీని కొత్తగూడెం మున్సిపల్ అధికారులు బదనాం చేస్తున్నారని, వారి మూలంగా రాబోవు ఎన్నికల్లో తమ పార్టీని స్థానిక ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని, వార్డు సమస్యలు విన్నవించినా పట్టించుకోవట్లేదని, విద్యుత్ స్తంభాలు విరిగిపడుతున్నాయి చెప్పినా వినట్లేదని, ఎమ్మెల్యే చెప్పిన వినకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని బీఆర్ఎస్ పార్టీకి చెందని కొత్తగూడెం మున్సిపాలిటి 36వ వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణలో అధికారులు ఇస్తారాజ్యం సరికాదని, వార్డు ప్రజలను ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకోబోమని, మంచినీళ్లు రాక రెండు నెలలు గడుస్తున్నా స్పందన లేదని, వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని వార్డు ప్రజలతో కలిసి నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా 36వ వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి మాట్లాడుతూ.. కొత్తగూడెం పట్టణంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే అధికారులు, అధికార పార్టీకి చెడ్డపేరు తెస్తున్నారని, వార్డులో రెండు నెలలుగా కిన్నెరసాని పంపునీళ్లు రావడం లేదని స్థానికులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. వార్డులో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు రోడ్డుకు అడ్డుగా ఉన్నాయని, వాటిని తొలగించాలని కోరుతూ పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా స్థానిక కౌన్సిలర్‌కు తెలియకుండా మార్కింగ్ ఇచ్చారని, దీంతో ఆయా ఇళ్లవారు, ఎంతో శ్రమపడి నిర్మించుకున్న ఇళ్లు తొలగిస్తారని భయాందోళన చెందుతున్నారని, దీని వలన అధికార పార్టీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులైన వారికి చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇలా అధికారులు ఎవరి ప్రోద్భలంతో స్థానిక కౌన్సిలర్‌కు సమాచారం లేకుండా వార్డు సమస్యలు పట్టించుకోకుండా చేస్తున్నారో చెప్పేంతవరకు నిరసన దీక్ష విరమించబోమని తెలియజేశారు. అనంతరం మున్సిపల్, విద్యుత్ శాఖాధికారులు దీక్షా శిబిరం వద్దకు చేరుకొని పెం డింగ్ పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇవ్వడంతో కొత్తగూడెం మున్సిపాలిటి 36వ వార్డు కౌన్సిలర్ బీమా శ్రీవల్లి దీక్షను విరమించారు. ఈ దీక్షలో రాజేశ్వరి, సుజాత, రమ, జయ, వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.






### అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో

# ఘనంగా ఇంజనీర్స్ డే

**పాల్గొన్న లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కె.వి.రంగా కిరణ్**



**శామ్, సెప్టెంబర్15(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సుజాతనగర్ మండల పరిధిలోని వేపలగడ్డలో గల అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం శ్రీనగర్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సెమినార్ హాల్లో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కె.వి.రంగా కిరణ్ విశిష్ట అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగా కిరణ్ మాట్లాడుతూ భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆయన్ని ఆదర్శంగా తీసుకోవా లన్నారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశం గర్వించేదగ్గ ఇంజనీర్ అభివర్ణించారు. అనంతరం కళాశాల సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులు కోటేశ్వరరావు, డాక్టర్ రామారావు, చలపతిరావు, అబ్దుల్ కలాం కళాశాల ప్రిన్సిపాల్ సీతారాం ప్రసాద్, ఆకుల నాగేశ్వరరావు గౌడ్, చింతలచెరువు శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంజినీర్లు జాతికి అంకితమై పని చేయాలి

- భావి భారత నిర్మాణంలో వారి నిర్మాణాలే నిదర్శనం
- దేశ అభివృద్ధికి ఇంజినీర్లు కృషియే ఎంతో కీలకం
- కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్
- లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఘనంగా ఇంజినీర్స్ డే
- పలువురి ఇంజనీర్లను ఘనంగా సత్కరించిన డీఎస్పీ, క్లబ్ సభ్యులు





మోక్షగుండం చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న డీఎస్పీ



**శామ్, సెప్టెంబర్15(కెరటం ప్రతినిధి)**

ఇంజినీర్లు జాతికి అంకితమై పని చేయాలని, భావి భారత నిర్మాణంలో వారి నిర్మాణాలే నిదర్శనమని, దేశ అభివృద్ధికి ఇంజినీర్లు కృషియే ఎంతో కీలకమని కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తగూడెం నందు యన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు జరిగాయి. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి అధ్యక్షతన పలు విభాగాల్లో ఇంజనీర్స్‌గా పనిచేస్తున్న 10 మంది ఇంజినీర్లను షాల్, మెమోంటో, మొక్కలతో ఘనంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ ఇంజినీర్లు జాతికి అంకితమై పని చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. భావి భారత నిర్మాణంలో దేశ ఉన్నతిని చాటే విధంగా వారు నిర్మించిన కట్టడాలు, బహుళార్ధ సాధక ప్రాజెక్టులే నిదర్శనంగా నిలుస్తాయని, దేశ అభివృద్ధి ఎంత పురోగమిస్తుందో దేశంలోనే ప్రాజెక్టులు, కట్టడాలే తెలియపరిస్తాయని, మేధావులు అయిన ఇంజినీర్లు కృషియే వాటికి నిలువెత్తు నిదర్శనం అని వారు కీర్తించారు. అటువంటి ఇంజినీర్లును సన్మానించుకునే అవకాశాన్ని కల్పించిన లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి లయన్ పూర్ణ చందర్ రావు, కార్యదర్శి లగడపాటి రమేష్, మోరిశెట్టి మోహన్ రావు, కొయ్యడా నగేష్, కూర శ్రీధర్, మోహన్ రావు, ప్రభాకర్ రావు, బాలు, అశోక్ చౌహాన్‌లు పాల్గొన్నారు.

# దేశం గర్వించే ఇంజనీర్ మోక్షగుండం

- డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే. శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్స్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వేంకటేశ్వర రెడ్డి
- కార్పొరేట్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విశ్వేశ్వరయ్య 163వ జయంతి వేడుకలు
- విశ్వేశ్వరయ్య కాంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

**శామ్, సెప్టెంబర్15(కెరటం ప్రతినిధి)**

దేశం గర్వించే ఇంజనీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే. శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్స్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వేంకటేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ ఎదురుగా గల మోక్షగుండం విశ్వేశ్వరయ్య చౌక్‌లో మన భారత దేశం గర్వించే సివిల్ ఇంజనీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే. శ్రీనివాస్, డైరెక్టర్ ప్లానింగ్స్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వేంకటేశ్వర రెడ్డి పాల్గొని శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య కాంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




ఈ సందర్భంగా వేడుకలలో పాల్గొన్న ఇంజనీర్‌లను, ఇతర అధికారులను ఉద్దేశించి డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్.వి.కే.శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చాలా నిరాడంబరమైనటువంటి స్థాయి నుంచి ప్రపంచం గర్వించదగ్గ ఇంజనీర్లలో ఒకరుగా ఎదగడం భారతదేశానికి ఎంతో గర్వకారణం అన్నారు. బ్రిటిష్ వారి కాలంలోనే ఆయన కేవలం వృత్తి పరంగా ఇంజనీరుగా అత్యున్నతమైనటువంటి విజయాలు సాధించడం మాత్రమే కాకుండా ఆనాటి కాలంలోనే బ్రిటిష్ వారి చేత ఎన్నో సన్మానాలు పొందడం జరిగిందన్నారు. ఆయన కేవలం భారత దేశంలో మాత్రమే కాక దేశ విదేశాలలో కూడా ఆయన తన గుర్తింపును నిలుపుకునే కార్యక్రమాలు ఎన్నో చేయడం జరిగిందని తెలిపారు. తన క్రమశిక్షణ, నిబద్ధత, మెదస్సుతో ఎన్నో ఇంజనీరింగ్ అధ్భుతాలు సృష్టించి చరిత్రలో నిలిచిపోయారని, ఆయన సేవలు ఎక్కువగా మైసూర్ రాష్ట్రానికి అందించినప్పటికి తెలుగు నాట కూడా ఎన్నోగొప్ప ప్రతిష్టాత్మకమైన ఇంజనీరింగ్ నిర్మాణాలకు తన సహాయాన్ని అందించారని, నేటి ప్రతి యువ ఇంజనీర్ విశ్వేశ్వరయ్య జీవన ప్రస్థానాన్ని స్ఫూర్తిని పొంది కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తూ, కొత్త ఆవిష్కరణలను సమాజానికి అందించాలని తెలిపారు.

డైరెక్టర్ ప్లానింగ్స్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పినటువంటి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ డేగా నిర్వహించుకో వడం ఎంతో సంతోషదాయకమని, అదేవిధంగా ప్రస్తుత యువత మోక్షగుండం విశ్వేశ్వరయ్యని స్ఫూర్తిగా తీసుకొని ఇంజనీరింగ్‌లో ప్రగతిని తీసుకురావడానికి తమ వంతు కృషి చేయడానికి పూనుకోవాలన్నారు. ఈనాడు భారతదేశంలో ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ ప్రాజెక్టులను చేపట్టడం కోసం పునాదులు వేయడం మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో కూడా సాగిందని చెప్పుకోవచ్చు అని తెలియజేశారు. జిఎం సివిల్ టి.సూర్యనారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల జనరల్ మేనేజర్‌లు కే.బసవయ్య, ఎం.సుబ్బారావు, జి. వెంకట రమణ, బిహెచ్.వేంకటేశ్వర రావు, జి.మోహన్ రెడ్డి, ఎస్.జగన్ మోహన్ రావు, జి.కమలాకర్ భూషణ్, సిహెచ్.నవీన్ కుమార్, జి.ఎస్.జానకిరామ్, జి.నాగేశ్వర రావు, ఎన్.వేంకటేశ్వర రావు, ఏ.రవి కుమార్, డి.లలిత్ కుమార్, డిజిఎం(సివిల్) రాజ శేఖర్, డివై.ఎస్ఈ(సివిల్) రవి కుమార్, ఇతర జిఎం లు, వివిధ విభాగాల ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











## నీటిని వృథా చేయకుండా వాడుకోవాలి

**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు**

**శామ్, సెప్టెంబర్15(కెరటం ప్రతినిధి)**



కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, గౌతమ్ పూర్, ధన్బాద్ పరిసర ప్రాంతాలకు మంచినీటిని వీకే.7ఇంక్లైన్ గని, పద్మావతి గని నుండి సరఫరా చేస్తున్నామని, కానీ ప్రస్తుతము వీకే.7 ఇంక్లైన్ గని మూసివేస్తున్న సందర్భంగా నీటి సరఫరాలో అంతరాయం ఉండోచ్చని, నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.. పై పేర్కొన్న పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగుల మంచినీటి సరఫరా కొరకు ప్రత్యామ్నాయా పనులు జరుగుతున్నాయని, అందువలన ఇంతకుముందులా మంచినీటిని సరఫరా చేయుటకు వీలు పడకపోవచ్చని, తక్కువ మంచినీటి సరఫరా అవుతుందని కావున దీనిని దృష్టిలో ఉంచుకొని పై పేర్కొన్న పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న కాలనీవాసులు నీటిని వృథా చేయకుండా తగు జాగ్రత్తగా పొదుపుగా వాడుకోవలసినదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు పత్రిక తెలియజేయడం జరిగింది.